Regd. No. H- 18

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 14-4-72

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 15

ఫ్యాన్సీ ఎలక్ట్రికల్ వర్క్సు

మా వద్ద అన్నిరకములయిన కరెంటు సామానులు సరసమైన ధరలకు విక్రయించబడును. నిపుణులయిన పనివారలచే మా ప్రత్యేకత.

స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2.
మైన్‌రోడ్డు, కుదువ అంగళ్లదగ్గర.

14-4-72 శుక్రవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్‌లో

Mere Apne
మేరే అప్నే

ప్రతివిద్యార్థి తప్పక చూడవలసిన
హిందీ చిత్రం —కలర్

## ఎమర్జన్సీ అధ్యక్షుడు ఇస్మాయిల్ గాంధీ భవనంకు తాళాలు వేయించేట్టే వున్నాడు!

# పి. వి. - ఇస్మాయిల్ మధ్య విభేదాలు!

## రాష్ట్ర రాజకీయాలలో వినూత్న పరిణామాలు: ఇస్మాయిల్‌కు సంజీవయ్య సపోర్టు, ముఖ్యమంత్రి నరసింహరావుకు దీక్షిత్ అండ

(మా హైదరాబాదు విలేఖరి)

రాష్ట్రకాంగ్రెసు రాజకీయాల్లో రానున్న కొద్దిమాసాల్లో వూహించడానికి వీలులేనంతటి మార్పులు రానున్నాయి- వీటికి కాంగ్రెసు హైకమాండు పరోక్షపు ప్రోద్బలం వుండేట్టుంది.

ఇంతవరకు ఐక్య కార్యాచరణకు దీక్ష వూనిన ఆర్గనైజేషనల్, పార్లమెంటరీ పక్షాలమధ్య సంబంధాలు బలహీన పడుతున్నాయి; అగాధం ఏర్పడుతూంది.

ప్రదేశ్ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ పార్టీ నాయకుల వర్గ్యతాలను పునః ప్రారంభించారు. మూకుమ్మడిగా వర్ధ్నాలుగు మందిపై క్రమశిక్షణ నోటీసులు జారీ చేసారు. ముందుగా పార్టీనుండి సస్పెండు చేసారు. మరో 30 మందికికూడా త్వరలో ఉద్వాసన చెపుతారట.

ఎలక్షన్ల ముందు 300 మందిని పార్టీనుండి ఆరు సంవత్సరాలవరకు బహిష్కరించారు. అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులంటే జనానికి "నియంతా"? అనే అనుమానం కలుగుతూంది. ఆయన కాంగ్రెసు అనిఅగ్‌మార్కు ముద్రవేస్తే "కాంగ్రెసు" అయేట్లు, లేకపోతే కాకపోనేట్టున్నది.

వెనుకటికి బ్రిటిష్ గవర్నమెంటును తనేస్థాపించినట్లు, తనేబిడ్డ అని కాంగ్రెసు నాయకులు ఆక్షేపించినట్లున్నది ఇస్మాయిల్ గారి హయాంలో కాంగ్రెసు. దీన్నే "కల్లుకుండల కాంగ్రెసు" రాజ్యం అన్నాడు ఒక సర్వోదయవాది.

ఇస్మాయిల్ గారికి కోపం వచ్చింది రాజ్యసభ ఎన్నికల్లో అధికార అభ్యర్థి ఓటమట. దానితో వారికి పార్టీలోగల క్రమశిక్షణారాహిత్యం ఒక్కసారిగా గుర్తుకు వచ్చింది. హుటాహుటిన వీరవిహారం చేయడానికి ఉపక్రమించారు. కాంగ్రెసు అధిష్టానవర్గం కావాలనుకుంటున్న "కసాయి" కార్యక్రమానికి తాను చాలా తగినవాడినని రుజువుచేయాలనుకున్నట్టుంది.

రాజ్యసభ ఎన్నికల [illegible] హైదరాబాదు వచ్చిన అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరదయాళ్‌శర్మ [illegible]నేచెప్పాడు- ఈసారి రాజ్యసభ ఎన్నిక[illegible] కుంటకోలం

—కొరవ 7 వ పేజీలో

### బ్రహ్మానందరెడ్డి, చెన్నారెడ్డి గార్లమీద ప్రత్యేక రిపోర్టు?

మాజీముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, తెలంగాణా నాయకుడు డాక్టరు చెన్నారెడ్డి గార్లమీద కూడా ప్రత్యేకరిపోర్టు పోయివున్నదని విశ్వసనీయ వార్త. అంటే వీళ్లిద్దరిని కూడా కాంగ్రెస్‌నుండి తొలగించుటకు సంకల్పించారన్నమాట. అప్పటికి కాని ఆంధ్రలో కాంగ్రెస్ అధ్యాయం ముగింపు కాదు!



శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్

కాశి, బదరి, కేదారినాథ్, త్రిజుగన్నారాయణ, నేపాల్, కాశ్మీరు, జయపూర్, అజ్మీర్, సిమ్లా, పంచ ద్వారకలతోసహా,
60 రోజుల సంపూర్ణ ఉత్తరదేశ యాత్రకు
4-5-72 తేది నెల్లూరు నుండి 3 టైర్ స్లీపర్‌కోచ్‌యున్ను, టూరిస్టు కారేజియున్ను బయలుదేరును.

3 టైర్‌స్లీపర్ రైలు చార్జీ: బదరీ, కేదారీనాథ్, త్రిజుగన్నారాయణ బస్సు చార్జీలు, భోజనముతోసహా టిక్కెట్టు: రూ 925 లు.
డిటో టూరిస్టు క్యారేజియందు టిక్కెట్టు రూ. 850 లు.

గమనిక: ఇతర కంపెనీవారు వేసిన చార్జీలు, మా చార్జీలు గమనింపకోరుచున్నాము. సీటు 1-కి 100 రూపాయలు అడ్వాన్సుపంపిన, సీట్లు రిజర్వుచేయబడును.

ఈ యాత్రలో శ్రీశ్రీ స్వామి భక్తచరణ్
వెంకట రమణాజీ, మాతృశ్రీ రుక్మిణమ్మగారున్ను

శ్రీవారి శిష్యవర్గము, భక్తబృందముతో విచ్చేయుచున్నారు. యాత్రలో శ్రీవారు ప్రతినిత్యము గీతోపదేశమున్ను, పురాణ, భాగవత కాలక్షేపమున్ను శ్రీశ్రీశ్రీ బాలయోగీశ్వరులు స్వయముగా చెప్పిన తత్వోపదేశమున్ను పద్య, గద్య రూపాత్మకములతో శ్రీవారొసంగు దివ్యసందేశములు విని తరించుటకు మంచి అవకాశము, ఆస్తిక మహాశయులందరు ఈ యాత్రలో పాల్గొని దివ్యక్షేత్రములు దర్శించి తరింపవేడుచున్నాము.

— వివరములకు —
కె. కన్నయ్య,
శ్రీ రంగనాథ యాత్రాస్పెషల్ సర్వీసు,
దాడివారివీథి - నెల్లూరు.

పాడిపశువుల యజమానులు గమనించాలి!

తక్కువ ఖర్చుతో ఎక్కువ పాలు!

అన్నిరకాల పశువులకు
'ఎస్. ఆర్.' బ్రాండ్ మేత
ఎందువల్ల శ్రేష్ఠమో తెలుసా?

- ఎస్. ఆర్. బ్రాండు పశువులమేత సహజ పోషకపదార్థాలతో తయారు చేయబడిందికాబట్టి-
- ఎస్. ఆర్. బ్రాండు పశువులమేత సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో ప్రి మిక్సెడ్ చేయబడిందికాబట్టి-
- ఎస్. ఆర్. బ్రాండు పశువులమేత నిత్యావసరమైన విటమినులు, మినరల్, ట్రేస్ ఎలిమెంట్సును సమకూరుస్తుంది కాబట్టి-
- ఎస్. ఆర్. బ్రాండు మేత పశువులలోని పోషకపదార్థాల లోటును పూరిస్తుంది కాబట్టి-
- ఎస్. ఆర్. బ్రాండు మేతను సదావాడిన పాల ఉత్పత్తిని పెంచడమేకాక, పశువులకు పుష్టినిచేకూర్చి ఆరోగ్యాన్నికాపాడుతుంది.

కోడిపిల్లలకు, ఎడపిల్లలకు, గ్రుడ్లకోళ్లకుకూడా
ఎస్. ఆర్. బ్రాండు మేతవున్నది.

— ఎస్. ఆర్. బ్రాండు మేత ఈ క్రిందిచోట్ల దొరకును —

| | |
|---|---|
| కృష్ణ ఫర్టిలైజర్సు, | రేవతి స్టోర్సు, |
| (గాంధీపార్కు ఎదురుగా), | రాజవీధి, |
| కోవూరు (ఫోను: 81) | గూడూరు (ఫోను: 489) |

— ఇతర వివరాలకు —

పయనీర్ ఇండస్ట్రీస్

వాటర్‌వర్క్సురోడ్డు (ఫోను: 520) గూడూరు.

ప్రొప్రయిటరు:
పెళ్లకూరు అశోక్‌కుమార్‌రెడ్డి.

